గాంధీ జయంతికి పకడ్బందీ ఏర్పాట్లు

లంగర్‌హౌస్: బాపు జయంతి, దసరా వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. లంగర్‌హౌస్ బాపు ఘాట్‌ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకేరోజు గాంధీ జయంతితో పాటు ఇక్కడే దసరా ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారన్నారు. లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాములు. ఎస్సైలు రాంబాబు, మునావర్ అలీ ఉన్నారు.

గుడిమల్కాపూర్‌లో 'సేవా పక్వాడ'

గోల్కొండ: 'సేవా పక్వాడ'లో భాగంగా బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. 'ఏక్ ఝాడ్ మాకే నామ్' అనే నినాదంతో మొక్కలు నాటామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీకాంత్ యాదవ్, మాణిక్‌ప్రభు, దేవర శ్రీనివాస్, కార్పొరేటర్ బోయిని దర్శన్, డిజ్వర్‌సింగ్, నరేశ్‌జాదవ్, రాజేశ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

గ్రూప్-1కు పాతబస్తీ యువకుడి ఎంపిక


వి.గణపతి శాస్త్రి

గౌలిపురా: పాతబస్తీ గౌలిపురాకు చెందిన విశ్రాంత ఎంఈఓ ప్రభాకర్ రావు మనుమడు వి.గణపతి శాస్త్రి టీజీపీఎస్సీ గ్రూప్-1లో 269వ ర్యాంక్ సాధించి ఆడిట్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. ప్రభాకర్ రావు కుమారుడు రమేశ్ కుమార్ హైకోర్టు అడ్వకేట్‌గా కొనసాగుతున్నాడు. విద్యానగర్‌లోని మదర్స్ ఇంటిగ్రేల్ హైస్కూల్‌లో గణపతి శాస్త్రి పాఠశాల విద్యాభ్యాసం సాగింది. బాగ్ అంబర్‌పేటలోని చైతన్య కాలేజీలో ఇంటర్ పూర్తిచేశాడు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఈ మెకానికల్ ఇంజినీరింగ్ చదివాడు. గ్రూప్-1కు ఎంపికవ్వడంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సివిల్స్ సాధించడమే తన ధ్యేయమని గణపతి శాస్త్రి తెలిపారు.

ఫలక్‌నుమా డిపో తనిఖీ


తనిఖీ చేస్తున్న ఆర్.ఎం. సుధా పరిమళ

చాంద్రాయణగుట్ట: ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోను రీజియన్ మేనేజర్ సుధా పరిమళ గురువారం తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా గేట్ మీటింగ్ నిర్వహించారు. డి పో అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని సూచించారు. రాఖీ పౌర్ణమి రోజు అత్యధిక ఈపీకే సాధించిన డ్రైవర్లు శ్రీకాంత్, రాజు, భాస్కర్, శ్రీధర్, మంజుల, శ్రీనివాస్, ఉత్తమ కేఎంపీఎల్ సాధించిన కండక్టర్లు ఇంతియాజ్, షమియుల్లాలన సత్కరించారు. అనంతరం ఆమె డిపోలో మొక్కలు నాటారు.

ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ఆవరణలో స్మారక సభ


మాట్లాడుతున్న వేద కుమార్

అఫ్జల్‌గంజ్: ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ డెక్కన్ స్టడీస్, పలు పౌర సమాజ సంస్థల సహకారంతో ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ఆవరణలోని చారిత్రక చింత చెట్టు కింద గురువారం స్మారక సభ నిర్వహించారు. 1908లో మూసీ వరదల సమయంలో దాదాపు 150 మందికి ప్రాణాధారం అయిన ఈ చెట్టు, మానవతా సేవకు ప్రతీకగా స్మారకంగా నిలిచిందని పలువురు గుర్తు చేశారు. ఈ సందర్భంగా పండిట్ పరాశర్ మూసీ వరదలకు అంకితమైన లావణి గానం చేశారు. సంస్థ అధ్యక్షుడు వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ.. 2008లో ప్రారంభమైన ఈ జ్ఞాపక సభ ఏటా నిర్వహిస్తున్నామన్నారు. 20 ఏళ్లుగా ఎఫ్‌బీహెచ్ మూసీ నదిపై చేపట్టిన అధ్యయనాలు, ప్రభుత్వానికి అందజేసిన సూచనలు వివరించారు. మానవ హక్కుల కార్యకర్త జీవన్‌కుమార్, పౌరసమాజం నిర్లక్ష్య పరిపాలనను ప్రశ్నించాలని, ప్రజలను నగరాభివృద్ధిలో భాగస్వాములుగా చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ జి.రామేశ్వర్‌రావు (డైరెక్టర్, ఈఎస్‌ఐసీ), బి.నారాయణ (రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్, హెరిటేజ్ తెలంగాణ), నర్సారెడ్డి (టీఆర్‌ఎస్ఎంఏ), ఆకుల రవీందర్, శంకర్ (జైభీమ్), రామరాజ్, ఇలియాస్, శ్రీహరి, సయ్యద్ ఖలీద్, శ్రీలత, సయ్యద్ ఖైజర్ భాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రవీంద్రభారతిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

రామ..రామ..రామ ఉయ్యాలో..

- రవీంద్రభారతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు
- ఆడిపాడిన ఉద్యోగులు, మహిళా సంఘం సభ్యులు


బతుకమ్మ వేడుకల్లో మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేనీ

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం రవీంద్రభారతిలో మున్నూరుకాపు మహిళా సంఘం, క్లిక్ సంస్థ మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు ప్రతీక అని భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు.

వ్యవసాయ శాఖ కార్యాలయంలో

బషీర్‌బాగ్‌లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జానపద గీతాలతో ఉద్యోగులు ఆడిపాడగా అక్కడి వాతావరణం పూల పరిమళం, కళా సోయగంతో నిండిపోయింది. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ అధికారుల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయంలో..

అబిడ్స్: గన్‌ఫౌండ్రీలోని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గురువారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ముందుగా దస రా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ వేడుకలను టీఎన్జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేనీ, డీఈఓ రోహిణి ప్రారంభించారు. మహిళా ఉద్యోగులతో పాటు పలువురు సిబ్బంది ఆటపాటలతో సందడి చేశారు. టీఎన్జీఓస్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కేఆర్.రాజీకుమార్, కార్యదర్శి భాస్కర్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, నాగిరెడ్డి, ఉమారెడ్డి, శంకర్, వైదిక్ శాస్త్రి ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని అప్పగించండి


వీహెచ్‌తో ఇబ్రహీంబాగ్ శ్మశానవాటిక పరిరక్షణ సమితి ప్రతినిధులు

గోల్కొండ: ఇబ్రహీంబాగ్ శ్మశాన వాటిక స్థలాన్ని తమకే అప్పగించాలని శ్మశాన వాటిక పరిరక్షణ సమితి ప్రతినిధులు కోరారు. ఈమేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావును గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఈ స్థలాన్ని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు కేటాయించిందని ప్రస్తుతం స్థలాన్ని చదును చేస్తున్నారని స్థలం వారు స్వాధీనం చేసుకుంటే ఇబ్రహీంబాగ్ వాసులకు స్థలం లేకుండాపోతుందన్నారు. వీహెచ్ స్పందిస్తూ శ్మశానవాటిక మొత్తం వివరాలు తనకు అందిస్తే హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కమిటీ అధ్యక్షుడు ఎస్.రాజువస్తాద్, ప్రధాన కార్యదర్శి వినాయక దయానంద్, వి.ఎస్.రాజుమాదిగ తదితరులు ఉన్నారు.

దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో క్రీడాపోటీలు



లంగర్‌హౌస్: దసరా ఉత్సవ సమితి తరఫున ప్రశాంత్‌నగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా పోటీలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు పోటీపడుతూ ఆడారు. దసరా వరకు ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విజేతలకు దసరా రోజు బహుమతులు అందిస్తామని లంగర్‌హౌస్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాండు కుమార్, సుధీర్, పూర్ణ, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

స్టాన్లీ, మెథడిస్ట్ కళాశాలల కరస్పాండెంట్‌కు అవార్డు


కృష్ణారావుకు అవార్డు అందజేస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

అబిడ్స్: స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల, మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.కృష్ణారావుకు జీ తెలుగు న్యూస్ అచీవర్స్ అవార్డు-2025 వరించింది. అత్యుత్తమ నాయకత్వం, విద్యారంగ అభివృద్ధికి, మారుతున్న సాంకేతిక విద్యారంగానికి ఆయన చేసిన కృషికి గాను జలవిహార్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్, ఎంపీ ఈటల రాజేందర్ ఆయనకు అవార్డును అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యారంగ వ్యాప్తికి మారుతున్న సాంకేతిక విద్యను ఉన్నత ప్రమాణాలతో విద్యార్థులకు అందించేందుకు మరింత కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విక్టరీ ప్లే గ్రౌండ్‌లో అమ్మవారి భారీ విగ్రహం



సుల్తాన్‌బజార్: నవ దుర్గ, నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్‌లో 72 అడుగుల వారాహీ దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇది దేశంలోనే అతి పెద్ద విగ్రహంగా ఖ్యాతి గాంచింది. నవదుర్గ, నవరాత్రి ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గులాబ్ శ్రీనివాస్ 25 ఏళ్లుగా అతి పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో నగరంలోని చుట్టుపక్కల ప్రాంతాల వారు ఈ అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

అక్టోబర్ 2న రావణ దహనం


రాజేందర్ పర్షద్ జైస్వాల్

జియాగూడ: సిమోలంగన్ సమితి ఆధ్వర్యంలో అక్టోబర్ 2న విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘ సేవకుడు రాజేందర్ పర్షద్ జైస్వాల్ తెలిపారు. పురానాపూల్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. 75 ఏళ్లుగా పురానాపూల్ మూసీ నదిలో రావణ దహనం భారీ ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం 7 గంటలకు జియాగూడ జోర్‌బస్తీ నుంచి ఛత్రపతి శివాజీ మహారాజ్ వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణల ఊరేగింపు మధ్య మూసీ నదికి చేరుకున్న అనంతరం హనుమాన్‌జీతో రావణ దహనం ఉంటుందన్నారు. వేడుకలకు ముఖ్య అతిథిగా గోషామహల్ మాజీ కార్పొరేటర్ ముకేష్ సింగ్ హాజరు కానున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన జూనియర్ అడ్వకేట్లు

గోల్కొండ: టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌ను పలువురు జూనియర్ అడ్వకేట్లు గురువారం కలిశారు. హక్కుల పోరాటం కోసం తాము చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ జూనియర్ అడ్వకేట్ల డిమాండ్లు న్యాయమైనవని తాను మద్దతుగా ఉంటానని హామీనిచ్చారు. అనంతరం వారితో కలిసి జూనియర్ అడ్వకేట్లు చేస్తున్న ధర్నాచౌక్‌కు తరలివెళ్లారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



సంతోష్‌నగర్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన ఐ.ఎస్.సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చంపాపేట్ లక్ష్మారెడ్డి గార్డెన్ సమీపంలో 35-40 ఏళ్ల వ్యక్తి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో స్థానికులు, పోలీసులు 108 అంబులెన్స్ సహాయంతో చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీషీటర్‌కు 15 రోజుల జైలు


హుస్సేన్ ఖాన్

చాంద్రాయణగుట్ట: కత్తి పట్టుకుని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న రౌడీ షీటర్‌ను ఫలక్‌నుమా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా ఉండే హుస్సేన్ ఖాన్ రౌడీషీటర్. కొన్ని రోజులుగా కత్తితో బస్తీల్లో తిరుగుతూ ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ సామాన్యులను బెదిరిస్తున్నాడు. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసు విచారించిన న్యాయమూర్తి రౌడీషీటర్‌కు 15 రోజుల జైలు శిక్షను విధిస్తూ తీర్పునిచ్చారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

పండిట్ దీన్‌దయాళ్‌కు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

గోల్కొండ: గుడిమల్కాపూర్ డివిజన్ సేవా పక్షోత్సవ కన్వీనర్ గోదా లక్ష్మీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కో-కన్వీనర్లు జొన్నకుంటి మధుసూదన్, మనీష్, బీజేపీ కిసాన్ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షుడు మాణిక్‌ప్రభు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు తాళ్ల రాజేశ్, దేవర శ్రీనివాస్, జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, డిజ్వర్‌కృష్ణ, ముక్క కృష్ణగుప్తా తదితరులు ఉన్నారు.

కమ్యూనిటీ హాల్ వద్ద..


పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గౌలిపురా: శ్రీరాంనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద గౌలిపురా డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్‌దయాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్.రూప్‌రాజ్, జి.ధీరజ్‌లాల్, జి.రఘుకాంత్, కొడి సురేందర్, ఎం.స్వప్న, కె.రాజ్ కుమార్ ముదిరాజ్, కె.సాయి కుమార్, ఎ.మహేందర్ గిరి, ఎస్.రవి, సాకేత్, జి.నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా పుణ్యతిథి వేడుకలు


నిరుపేదలకు చీరలు అందజేస్తున్న సంఘ సేవకుడు నర్సింహ

జియాగూడ: 37 ఏళ్లుగా సాయిబాబా పుణ్యతిథి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని సంఘ సేవకుడు ఉత్తర చిట్టీల నర్సింహ అన్నారు. జియాగూడ భరత్‌నగర్‌లో షిర్డీ సాయిబాబా 107వ పుణ్యతిథిని పురస్కరించుకుని గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, గణేశ్ హోమం, సాయిబాబా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అఖండ హారతి, మహాన్నదానం, నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోల్కొండ జిల్లా బీజేపీ కార్యదర్శి రమేశ్ చౌగ్లే, అమరావతి, సాయికిరణ్, స్వప్న, వెంకట్ సాయి, వైష్ణవి, చేతనాదేవి, లక్ష్మీకుమారి, గ్యాన్వి, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు


ప్రసంగిస్తున్న వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్

సుల్తాన్‌బజార్: తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఫార్మసిస్ట్‌ల సంఘం ఆధ్వర్యంలో కోఠిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఫార్మసిస్ట్‌లు వైద్య రంగంలో వెన్నెముకలాంటివారన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు సోమ మల్లన్న మాట్లాడుతూ.. కొత్తగా రూపొందిస్తున్న స్టాఫ్ పాటర్న్ విషయంలో శాస్త్రీయ, వాస్తవ అవసరాలకు అనుగుణంగా ఫార్మాసిస్ట్ సంఖ్య ఉండాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రామారావు, నాయకులు పాండు, మైకేల్, అమృతరావు, నర్సిములు, సెల్వరాణి, శిరీష, ప్రభాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున ఫార్మసిస్ట్‌లు పాల్గొన్నారు.

'స్వచ్ఛ భారత్ అభియాన్'లో భాగస్వాములవ్వాలి


కార్యక్రమంలో పాల్గొన్న సీఆర్‌పీఎఫ్ అధికారులు

చాంద్రాయణగుట్ట: దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన 'స్వచ్ఛ భారత్ అభియాన్' కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సీఆర్‌పీఎఫ్ సౌత్ జోన్ ఎస్‌డీజీ ప్రధాన కార్యాలయ అధికారి ఐజీపీ ఎ.శ్రీనివాస్ అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్‌పీఎఫ్ కేంద్రీయ విద్యాలయ ఆవరణలో గురువారం 'స్వచ్ఛ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందితో కలిసి చెత్తా చెదారాన్ని తొలగించారు. అనంతరం విద్యార్థులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవన్నారు. కార్యక్రమంలో డీఐజీ పవన్ కుమార్ బాసన్, కమాండెంట్లు సుందరం, సోమ్‌నాథ్ మహారాణా, డిప్యూటీ కమాండెంట్ మానికన్, సహాయ కమాండెంట్ గణేశ్ కుమార్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జి.పి.డి.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన


పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీకాంత్‌యాదవ్

గోల్కొండ: 'స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్' కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుడిమల్కాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌యాదవ్ సూచించారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు చేశారు. బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, రాధాకిషన్‌యాదవ్, శ్రీకాంత్‌సాగర్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కార్వాన్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ..

అబిడ్స్: 'స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్' లో భాగంగా కార్వాన్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. నగరంలోని పలు ఆసుపత్రులకు చెందిన వైద్యులు కర్రి రత్నమాల, శైని, అమృత, ఝాన్సీరాణి, స్నేహకుమారి, సత్యం మురళీధర్‌తో పాటు ఇతర వైద్యులు మహిళలు, ఇతరులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.


శిబిరంలో డాక్టర్ శ్రీకాంత్‌తో పాటు వైద్యులు

పెటా టీఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ఆదినారాయణ


సభ్యులకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

గన్‌ఫౌండ్రీ: ఇండోర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో 2025-27 సంవత్సరానికి గాను పెటా నూతన కమిటీని ఎన్నుకున్నారు. వ్యాయామ విద్యా ఉపాధాయ సంఘం తెలంగాణ (పెటా టీఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ఆదినారాయణ, అధ్యక్షుడిగా బి.రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పొన్నగాని కృష్ణమూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నాగరాజు, కోశాధికారిగా సక్రు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 400 పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయడం, 1803 నూతన ఎస్ఏ వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సమావేశంలో తీర్మానించారు. క్రీడల ప్రాధాన్యత, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆదినారాయణ హామీనిచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే మల్‌రెడ్డి, రంగారెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సత్కరించారు. అదేవిధంగా ఇటీవల గెజిటెడ్ ప్రాధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన పీఈటీలను సన్మానించారు.

ఆలయ ముఖద్వార పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్

అఫ్జల్‌గంజ్: అశోక్‌బజార్‌లోని బిజిలి మహంకాళి ఆలయ ముఖ ద్వార పనులను ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు రూ.11 లక్షల వ్యయంతో పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఆలయ నిర్వాహకులు, స్థానికులు ముత్యాల గోవింద్‌రాజ్, అశోక్‌యాదవ్, ప్రమోద్‌కుమార్, జి.ప్రసాద్, విజయసారథి, దేవేందర్ యాదవ్, జగన్, శంకర్‌లాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.